క్లుప్తంగా

ఉచిత న్యాయసేవలకు దరఖాస్తు చేసుకోండి



ఖైదీలతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ

బొబ్బిలి: రిమాండ్ ఖైదీల్లో ఎవరికైనా ఉచిత న్యాయసేవలు అవసరమైతే దరఖాస్తు చేసుకోవాలని బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి ఎస్.అరుణశ్రీ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టిన ఆమె.. స్థానిక సబ్‌జైలును సందర్శించి, అక్కడి ఖైదీలను వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఖైదీలకు అవసరమైన మౌలిక సదుపాయాలు పక్కాగా కల్పించాలని జైలు సిబ్బందికి సూచించారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

రామభద్రపురం: పేదల అభ్యున్నతే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో విలేకరులతో మంగళవారం మాట్లాడిన ఆయన.. నవరత్నాలు ప్లస్ పేరిట సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోలోని హామీలతో రాష్ట్రంలోని అన్నివర్గాలకు మేలు జరుగుతుందన్నారు. ప్రధానంగా పేదలకు మంచి చేసే అనేకానేక సంక్షేమ పథకాలు అందులో ఉన్నాయన్నారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలోని హామీల్లో 99 శాతానికి పైగా హామీలు నెరవేర్చిన జగనన్ననే ఈసారి కూడా ప్రజలు బలంగా నమ్ముతున్నారన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యూఎన్ రాయులు, మండల జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ సింహాచలంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సంతకవిటిలో ఎన్నికల ప్రచారం

సంతకవిటి: మండలంలోని మంతిన, అప్పల అగ్రహారం, జి.ఎస్.పురం, వాల్తేరు, కావలి గ్రామాల్లో విజయనగరం ఎంపీ అభ్యర్థి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్‌లు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్‌మోహన్‌రావు ఓ ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఉదయం 8 గంటలకు మంతిన గ్రామంలో ప్రారంభమయ్యే ఈ ప్రచార కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులంతా హాజరు కావాలని కోరారు.

ప్రజాప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి



బొబ్బిలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

బొబ్బిలి: రానున్న ఎన్నికల్లోనూ ప్రజాప్రభుత్వమైన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి, గెలిపించాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు కోరారు. స్థానిక పట్టణంలోని 31వ వార్డులో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయనకు అక్కడి ప్రజలు సాదరస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన ఈ ఐదేళ్ల కాలంలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. కుల, మత, రాజకీయ పార్టీలు చూడకుండా అందరూ సమానమేనన్న భావనతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన చేశారన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పారదర్శకంగా ప్రభుత్వ సేవలు అందించడంతో పాటు ప్రతీ సచివాలయం పరిధిలో ప్రజల మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. అలాగే వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే లంచాలకు తావులేకుండా సంక్షేమ పథకాలు అందించారన్నారు. గతంలో టీడీపీ హయాంలో ఏ ఒక్క పథకం కావాలన్నా, ఆఖరికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు కావాలన్నా అప్పటి జన్మభూమి కమిటీలు, ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఉండేదన్నారు. అప్పటి టీడీపీ పాలనకు ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. ఎన్నికల వేళ టీడీపీ నేతలు చెప్పే మాయ మాటలు నమ్మి, మోసపోవద్దన్నారు. సీఎం జగనన్నతోనే అన్నివర్గాలకు మేలు అని, మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, తనను ఎమ్మెల్యేగా గెలిపించి, పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సీహెచ్ రమేష్‌నాయుడు, జేసీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్.శ్రీకాంత్, పట్టణ ఇన్‌చార్జ్ ఆర్.ఈశ్వరరావు, కౌన్సిలర్లు అనసూయ, వనజకుమారి, రాజగోపాలనాయుడు, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షుడు సత్యంనాయుడు, ఎంపీపీ ప్రతినిధి బాబ్జీరావు

తెర్లాం: ఎన్నికల ప్రచారంలో భాగంగా బొబ్బిలిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం నిర్వహించే సభను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తెంటు సత్యంనాయుడు, ఎంపీపీ ప్రతినిధి నర్సుపల్లి బాబ్జీరావు కోరారు. ఇదే విషయమై మండల కేంద్రంలో విలేకరులతో మంగళవారం మాట్లాడిన వారు.. ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు మండలం నుంచి పెద్దసంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు, మద్దతుదారులంతా హాజరై, పార్టీ బలం చాటాలన్నారు.

బాడంగి: బొబ్బిలిలో బుధవారం జరిగే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సభను జయప్రదం చేయాలని జేసీఎస్ జిల్లా కన్వీనర్ శంబంగి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఇదే విషయమై స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడిన ఆయన నీళ్లట్యాంకు వద్ద ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే సభకు మండలం నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు హాజరై, మద్దతు తెలపాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటనాయుడు, జేసీఎస్ కన్వీనర్ ఎం.శంకరరావు, జెడ్పీటీసీ పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి

వైఎస్సార్ సీపీ నేతలు ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. మంగళవారం జరిగిన ప్రచారంలో ఇంటింటికీ వెళ్లిన నాయకులు ఈ ఐదేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. గ్రామగ్రామాన ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నేతలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండడం విశేషం. – సాక్షి నెట్‌వర్క్.



రాజాం పట్టణంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ సతీమణి డాక్టర్ మాధవీలత ఎన్నికల ప్రచారం



రేగిడి: బుడితిపేటలో వైఎస్సార్ సీపీ నేతల ఎన్నికల ప్రచారం



తెర్లాం: కాగాంలో ఎన్నికల ప్రచారంలో పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు శేషగిరి తదితరులు

సీఎం జగన్‌తోనే పథకాలు కొనసాగింపు



సంతకవిటి: మండాకురిటిలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్, ఎంపీ బెల్లాన

- ఎన్నికల ప్రచారంలో ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే అభ్యర్థి తలే రాజేష్

సంతకవిటి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పథకాల అమలు కొనసాగింపు సాధ్యమని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ రాజాం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలే రాజేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని మండాకురిటి గ్రామంలో మంగళవారం పర్యటించిన వారికి గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన వారు ఈ ఐదేళ్లలో జగనన్న ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. రాష్ట్రంలోని అన్నిప్రాంతాలు, అన్నివర్గాల ప్రజలు బాగుండాలన్నదే సీఎం జగనన్న తపన అని, ఆ దిశగా ఆయన తన ఐదేళ్ల పాలనను కొనసాగించారన్నారు. 2019 ఎన్నికల మేనిఫెస్టోలోని హామీల్లో 99 శాతం హామీలు నెరవేర్చి, ప్రజల ఆదరాభిమానాలు పొందారన్నారు. ప్రస్తుతం ఎన్నికల నేపథ్యంలో నవరత్నాల ప్లస్ పేరిట ప్రకటించిన హామీలకు సైతం ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. జగనన్న మాట అంటే ఓ నమ్మకమని, చేయగలిగిందే ఆయన చెప్తారని, చెప్పిందే ఆయన చేస్తారన్న విశ్వాసాన్ని ప్రజలు వ్యక్తం చేస్తుండడం చాలా ఆనందాన్నిస్తోందన్నారు. అధికారం కోసం బూటకపు హామీలతో ఓట్ల కోసం వచ్చే టీడీపీ కూటమి నేతలను నమ్మవద్దన్నారు. గతంలోని టీడీపీ పాలనకు ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లోనూ ప్రతిఒక్కరూ ఎమ్మెల్యే, ఎంపీ ఓట్లు రెండూ ఫ్యాన్ గుర్తుకే వేసి, తమను తద్వారా వైఎస్సార్ సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఎస్.జగన్‌మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్యే టి.భద్రయ్య, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ జి.స్వామినాయుడు, జేసీఎస్ కన్వీనర్ ఆర్.రమేష్‌నాయుడు, సర్పంచ్ బి.జ్యోతీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే యాదవుల సంక్షేమం

- ఎమ్మెల్సీ నర్తు రామారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

రాజాం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే యాదవుల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద రాజాం నియోజకవర్గానికి చెందిన యాదవులతో మంగళవారం సమావేశమైన ఆయన.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నివర్గాలకు అన్నివిధాలా సమప్రాధాన్యమిస్తున్నారన్నారు. యాదవ వర్గానికి చెందిన తనకు ఎమ్మెల్సీ సీటు ఇచ్చి, ఆదుకున్నారన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజూ రాష్ట్రంలోని యాదవుల బాగోగులు పట్టించుకోలేదని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం యాదవులకు న్యాయం చేస్తున్న జగనన్నకు మనమంతా అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రానున్న ఎన్నికల్లోనూ తమ వర్గ ఓటుబ్యాంకు అంతా వైఎస్సార్ సీపీకి బదిలీ అయ్యేలా మన వర్గానికి చెందిన వారిని చైతన్యం చేయాలన్నారు. ఎన్నికల వేళ టీడీపీ ప్రకటించే మోసపూరిత హామీలను నమ్మవద్దన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో మన ఓట్లంతా ఫ్యాన్ గుర్తుకు పడేలా చూసి, తద్వారా ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా ఉన్న తలే రాజేష్, బెల్లాన చంద్రశేఖర్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో యాదవ సంక్షేమ సంఘం కార్యదర్శి జి.కృష్ణ, శ్రీకాకుళం పట్టణ అధ్యక్షుడు ఎస్.శ్యామ్‌కుమార్, జిల్లా నాయకులు వల్లభరావు, మాజీ ఎమ్మెల్యే టి.భద్రయ్య, రాజాం పట్టణ, రూరల్ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, ఎల్.రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ బి.నర్సింహులు, వైస్ ఎంపీపీలు వై.వెంకటేష్, ఎస్.వర్షిణి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు కె.అప్పారావు, రాజాం ప్రాంతీయ యాదవుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.